విశాఖపట్టణం
ఆదివారం 31 మే 2026

For a pure tomorrow..

# జయ జయహే

jayajayahey.in సంపుటి: 9 సంచిక: 127 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool



## రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

2




## ఇక విశాఖ ఆర్‌ఆర్‌బీ..!

### స్థానికులకే ఉద్యోగాలకు ఛాన్స్

### దక్షిణ కోస్తా జోన్‌లో ప్రజల ఆకాంక్ష

(అమరావతి - జయజయహే)

విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటు కావాలన్న ఆకాంక్ష, సుదీర్ఘ పోరాటం వెనుక బలమైన కారణాలున్నాయి. స్థానిక నిరుద్యోగ యువతకు గతంలో జరిగిన అన్యాయాలు దీనికి బలమైన పునాదిరాయి వేశాయి. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు రైల్వే ఉద్యోగాల కోసం ఆర్‌ఆర్‌బీ పరీక్షలు రాయడానికి ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేది. ఆ సమయాల్లో వారు ఎదుర్కొన్న అవమానాలు, చేదు అనుభవాలు, వివక్ష ప్రత్యేక జోన్, సొంతంగా రిక్రూట్‌మెంట్ బోర్డు ఉండాలనే డిమాండ్‌ను బలపరిచాయి. విశాఖ రైల్వే జోన్ ఏర్పడింది సరే! ఇక విశాఖకు ప్రత్యేక రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు కావాల్సిన అవసరమేముంది? ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు-ఆర్‌ఆర్‌బీ పరీక్షలు రాయడానికి పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, కర్ణాటక లేదా తమిళనాడు వెళ్లాల్సి వచ్చేంది. మన ఉత్తరాంధ్ర ప్రాంతం ఒడిశా రాజధాని భువనేశ్వర్ కేంద్రంగా ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో ఉండేది. అక్కడ పరీక్షలు రాయడానికి వెళ్లే మన విద్యార్థులు అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. ఆ ప్రాంతానికి చెందిన కొన్ని వర్గాలు ఏపీ విద్యార్థులపై దాడులు చేయడం, అవమానించడంతో పాటు మా ఉద్యోగాలు ..మిగతా 2లో


# గొడ్డలి పార్టీ హానికరం

### వైసీపీ నెవెర్ అగైన్

### ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### కో ఆర్డినేటర్లతో సమావేశంలో కీలక వ్యాఖ్యలు





(అమరావతి - జయజయహే)

గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు.'వైఎస్సార్సీపీ నెవ్వర్ ఎగైన్, ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్' అనేది కూడా ప్రజల నినాదంగా మారుతోందని వెల్లడించారు. ఇప్పుడు వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు తనకు కూడా కొన్ని తెలియవన్నారు. 30 ఏళ్ల క్రితమే కడప జిల్లాలో పాలెగాళ్ల రాజ్యంపై వేసిన పుస్తకాన్ని ఇప్పుడు అందరూ చదువుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారని స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. నక్సలైట్లు గన్‌తో రాజ్యాధికారాన్ని సాధించలేరని చంద్రబాబు పేర్కొన్నారు. అలాంటిది వీళ్లు గొడ్డలితో ఎలా రాజకీయాలు ..మిగతా 2లో

# తెలంగాణలో టీడీపీకి మంచి క్యాడర్ ఉంది




### టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపైన

### తెలుగువారు ఎక్కడ ఉన్నా ఒక్కటే

### సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

### మహానాడు సక్సెస్ పై నేతలతో టెలికాన్ఫరెన్స్

(అమరావతి జయజయహే)

హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా ..మిగతా 2లో



## జూన్ 3న ముఖ్యమంత్రిగా డీకే ప్రమాణస్వీకారం

### కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

### 3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం

### డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్ధరామయ్య

### నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్

బెంగళూరు, జయజయహే

కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్‌పీ నేతగా డీకే శివకుమార్ ..మిగతా 2లో




## రాష్ట్రానికి అరుదైన ఘనత

### పీఎం - సేతు స్కీమ్ అమలకు ఎంపిక

### స్ట్రాటజిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్‌కు అనుమతి

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

రాష్ట్రానికి అరుదైన ఘనత లభించింది. దేశంలోనే తొలిసారిగా పీ ఎం - సేతు పథకం అమలు చేయనున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ మేరకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్‌కు సంబంధించిన 'స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్'కు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో విశాఖ ఐటీఐల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ప్రముఖ ఉక్కు ..మిగతా 2లో

## వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్

### పల్నాడు తరహాలో గోదావరిలో అమలు


### చెత్తతో విద్యుత్ ఉత్పాదనకు కసరత్తు

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి



(పల్నాడు - జయజయహే)

పల్నాడు జిల్లా కొండవీడు పరిధిలోని జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను సేకరించడం దగ్గర నుంచి బాయిలర్‌లో అది బూడిదగా మారే వరకూ.. ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ విధానంపై ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు, ప్లాంట్ నిర్వాహకులకు ఉప ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిందాల్ పరిశ్రమ తరహాలోనే గోదావరి నదీ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ సాంకేతికతను ఎలా అనుసంధానం చేయవచ్చో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నదీ ..మిగతా 2లో



## మంత్రాలయం వద్ద విషాద ఘటన

### తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు

2


# గొడ్డలి పార్టీ హానికరం

మొదటి పేజీ తరువాయి...

చేస్తారని ప్రశ్నించారు. హత్య రాజకీయాలు చేసిన వారు రాష్ట్రాన్ని పరిపాలించవచ్చు? కానీ బాధితులు మాత్రం జిల్లా రాజకీయాలు చేయకూడదన్నట్లుగా? వీరి సిద్ధాంతం ఉందని విమర్శించారు. వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉందన్నారు. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉందని తెలిపారు. సునీత పోరాటం కారణంగానే ఇప్పటికీ వివేకా హత్య కేసు సజీవంగా ఉందని చెప్పారు. నేటి తరానికి కూడా వీళ్ల హత్య రాజకీయాలు తెలుస్తున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

అంతకుముందు చంద్రబాబు ప్రాంతీయ కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. అబద్ధాలతో మైండ్ గేమ్ ఆడే గొడ్డలి పార్టీ పట్ల పూర్తి అప్రమత్తంగా ఉంటూ, వారి కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రాంతీయ కోఆర్డినేటర్లు తమ తమ నియోజకవర్గాల పరిధిలోని క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగన్ కుటిల రాజకీయాలను క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ ఎండగట్టాలని చంద్రబాబు స్పష్టంచేశారు.





ఆ వ్యాఖ్యలు సరికాదు : ఏపీతో పాటు ఈసారి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మహానాడు బాగా జరిగిందని నేతలు, చంద్రబాబుకు వివరించారు. మహానాడు కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలు సరికాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు హితవు పలికారు.

'తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణ గడ్డపై అని, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తరువాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడంపై పార్టీ శ్రేణులకు అభినందనలు. మహానాడులో ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు.

# రాష్ట్రానికి అరుదైన ఘనత

మొదటి పేజీ తరువాయి...

దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ భాగస్వామ్యంతో ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. జాతీయ స్థాయిలో రూ.60,000 కోట్ల బడ్జెట్‌తో చేపడుతున్న ఈ కార్యక్రమంలో మొదటి దశలోనే ఆంధ్రప్రదేశ్ ముందంజ వేసింది. విశాఖ ఐటీఐల అభివృద్ధికి అకడమిక్ భాగస్వామిగా నామ్ టెక్ సంస్థ కూడా రంగంలోకి దిగింది. ఈ ప్రాజెక్టులో 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌ను అమలు చేయనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఐటీఐ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు నేరుగా పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే పీ ఎం - సేతు లక్ష్యంగా కేంద్రం పేర్కొంది. 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో భాగంగా ప్రభుత్వ ఐటీఐలను బలోపేతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏపీ బాటలోనే నడవడానికి మరో 12 రాష్ట్రాలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. పరిశ్రమల భాగస్వామ్యానికి వేగంగా టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని కేంద్ర వర్గాలు వెల్లడించాయి.

## తెలంగాణలో టీడీపీకి మంచి క్యాడర్ ఉంది

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33% మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.

# మంత్రాలయం వద్ద విషాద ఘటన


### తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

మంత్రాలయం వద్ద విషాదం చోటుచేసుకుంది. తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లిన ఐదుగురు గల్లంతయ్యారు. హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర (5), సతీష్ (35), మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర (25), ధను (23), ఉరవకొండకు చెందిన సంధ్య (22) నదిలో గల్లంతైన వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రాలయంలోని ఓ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి పూజకు హాజరైన బంధువులు, పూజ అనంతరం సమీపంలోని తుంగభద్ర నదికి వెళ్లి ఈతకు దిగినట్లు సమాచారం. నీటి లోతు అంచనా వేయకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలుస్తోంది. ఘటనలో ఆదోనికి చెందిన అపర్ణ సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు పోలీసులు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక మృతదేహం లభ్యమైనట్లు సమాచారం. గల్లంతైన మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# భారత పర్యటనలో ట్రంప్ కుమార్తె

### స్వామి నారాయణ్ అక్షరధామ్, తాజ్ మహల్ సందర్శన



**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

భారత పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ, శనివారం చారిత్రాత్మక తాజ్ మహల్‌ను సందర్శించారు. భర్త మైఖేల్ బౌలోస్‌తో కలిసి, సుమారు గంటసేపు ఆ కట్టడాన్ని సందర్శించారని అధికారులు తెలిపారు. ఆ సమయంలో ఆ కట్టడాన్ని ఆసక్తికరంగా వీక్షిస్తూ ప్రాంగణంలోని వివిధ ప్రదేశాల్లో ఫొటోలు దిగారు. అంతేకాకుండా, తాజ్ మహల్ కట్టడం, దాని చరిత్ర, వాస్తుశిల్పంపై ఎంతో ఆసక్తి చూపారని, నిర్మాణం గురించి అనేక ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారని టూరిస్ట్ గైడ్ రమేశ్ దివాన్ తెలిపారు.

**స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించిన టిఫనీ**

దిల్లీ పర్యటనలో భాగంగా ప్రఖ్యాత స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని టిఫనీ సందర్శించారు. ఆలయంలోని శిల్పకళను ఆసక్తిగా తిలకించారు. అలాగే, ఆలయం ఆవరణలోని 108 అడుగుల నీలకంఠ్ వర్ణీ విగ్రహాన్ని సందర్శించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ పర్యటన గురించి ఎక్స్‌లో వేదికగా పోస్ట్ చేశారు. అందులో అక్షరధామ్ ఆలయ సందర్శనలో తన అనుభవాలు అద్భుతమని అభివర్ణించారు. "సంస్కృతి, వారసత్వాన్ని అన్వేషించిన ఒక అందమైన రోజు" అని టిఫనీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, టిఫనీ పర్యటన వేళ భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ కూడా స్పందించారు. భారత్ పర్యటనకు వచ్చిన టిఫనీ, ఆమె భర్తకు స్వాగతమంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం సృష్టించింది. చురు, బికనేర్ ప్రాంతాలను ఇసుక తుపాను అతలాకుతలం చేసింది. సునామీ తరహాలో భారీ ఈదురు గాలులతో నివాస ప్రాంతాలను ఇసుక ముంచెత్తింది. ఇసుక తుపానుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాను ధాటికి పట్టపగలే చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది.

**పట్టపగలే కమ్ముకున్న చీకట్లు**

రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో వాతావరణం అకస్మాత్తుగా మారిపోయింది. ఆకాశాన్ని భారీ ధూళి మేఘాలు కమ్మేయడంతో పట్టపగలే రాత్రిని తలపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భయంకరమైన ఇసుక తుపాను విరుచుకుపడింది. సుడిగాలిలా చెలరేగిన భారీ ధూళి మేఘాలు ఆకాశాన్ని పూర్తిగా కప్పేశాయి. విపరీతమైన వేగంతో గాలులు వీయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై




కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు హెడ్‌లైట్ల సాయంతో మెల్లగా కదిలాయి.

**భారీ వర్షం**

ఇసుక తుపానుకు స్థానిక మార్కెట్లలో గందరగోళం నెలకొంది. బలమైన గాలులు, ఇసుక తుపాన్ నుంచి రక్షించుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. ఈ భీకర గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు, కరెంటు స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వడగళ్ల వర్షం కురిసింది. దట్టమైన ఇసుక తుఫాను, భారీ వర్షం కారణంగా స్థానికుల రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సర్దార్‌షహర్ ప్రాంతంలో ధూళి మేఘాల తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఆకాశాన్ని ఇసుక మేఘాలు పూర్తిగా కమ్మేయడంతో, పట్టపగలే దట్టమైన చీకట్లు అలుముకున్న దృశ్యాలు చూపరులను భయాందోళనలకు గురిచేశాయి.

**మరో 4-5 రోజులపాటు ఇదే పరిస్థితి**

వెస్ట్రన్ డిస్టబెన్స్ వల్ల రాజస్థాన్‌లో మరో 4,5 రోజులపాటు ఇదే విధంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో ఇసుక తుపానులు కూడా కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు వద్దని శనివారం సూచించింది.



# వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్

మొదటి పేజీ తరువాయి...

పరీవాహక ప్రాంతాల్లో చెత్తను వేరు చేసి, దాన్ని విద్యుత్ తయారీకి ఉపయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.రాష్ట్రంలో రోజూ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా మరిన్ని 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన 'ఇండోర్ మోడల్' తరహాలో చెత్తను పద్ధతిగా, పారదర్శకంగా వేరు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు.. ప్లాంట్ అధికారులు ఉప ముఖ్యమంత్రికి అంతర్జాతీయ, జాతీయ స్థాయి గణాంకాలను వివరించారు. సింగపూర్‌లో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 2.8 శాతం కేవలం ఇలాంటి చెత్త ప్లాంట్ల నుంచే లభిస్తోందని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ గ్రిడ్‌తో ఈ వ్యర్థ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల అనుసంధానం చాలా అద్భుతంగా ఉందని అధికారులు ప్రశంసించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా వృథా శాతం అత్యంత తక్కువగా ఉండటం విశేషమని డిప్యూటీ సీఎంకు ఈ సందర్భంగా ప్లాంట్ అధికారులు తెలియజేశారు.

# ఇక విశాఖ ఆర్ఆర్‌బీ..!

మొదటి పేజీ తరువాయి...

మీకెందుకు అంటూ వివక్ష చూపడం వంటి ఘటనలు అనేకం జరిగాయి. విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటు కావాలన్న ఆకాంక్ష, సుదీర్ఘ పోరాటం వెనుక బలమైన కారణాలున్నాయి. స్థానిక నిరుద్యోగ యువతకు గతంలో జరిగిన అన్యాయాలు దీనికి బలమైన పునాదిరాయి వేశాయి. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు రైల్వే ఉద్యోగాల కోసం ఆర్ఆర్‌బీ పరీక్షలు రాయడానికి ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేది. ఆ సమయాల్లో వారు ఎదుర్కొన్న అవమానాలు, చేదు అనుభవాలు, వివక్ష ప్రత్యేక జోన్, సొంతంగా రిక్రూట్‌మెంట్ బోర్డు ఉండాలనే డిమాండ్‌ను బలపరిచాయి.

విశాఖ రైల్వే జోన్ ఏర్పడింది సరే! ఇక విశాఖకు ప్రత్యేక రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు కావాల్సిన అవసరమేముంది? ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు-ఆర్ఆర్‌బీ పరీక్షలు రాయడానికి పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, కర్ణాటక లేదా తమిళనాడు వెళ్లాల్సి వచ్చేంది. మన ఉత్తరాంధ్ర ప్రాంతం ఒడిశా రాజధాని భువనేశ్వర్ కేంద్రంగా ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో ఉండేది. అక్కడ పరీక్షలు రాయడానికి వెళ్లే మన విద్యార్థులు అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. ఆ ప్రాంతానికి చెందిన కొన్ని వర్గాలు ఏపీ విద్యార్థులపై దాడులు చేయడం, అవమానించడంతో పాటు మా ఉద్యోగాలు మీకెందుకు అంటూ వివక్ష చూపడం వంటి ఘటనలు అనేకం జరిగాయి.



# జూన్ 3న ముఖ్యమంత్రిగా డీకే ప్రమాణస్వీకారం

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్‌పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అదికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు పక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఏమి చేసింది

### పెండింగ్ ప్రాజెక్ట్ నిర్మించాలి
### ప్రజా అవసరాలు తీర్చాలి
### ప్రజలు హర్షించే అభివృద్ధికి ప్రణాళికలు అవసరం
### సిక్కోలు కు వెయ్యి కోట్లు కేటాయించండి వలసలు ఆపండి
### వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గురునాథ్ యాదవ్

**టెక్కలి మే 30 జయ జయహే**

ఉత్తరాంధ్ర అభివృద్ధి పై కూటమి ప్రభుత్వం సమాలోచనలు చేసి సమగ్ర ప్రగతికి, అది నాయకత్వం పాటుపడాలని అభివృద్ధి అన్ని ప్రాంతాలకు సమంగా ఉండేలా ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో నిరుద్యోగ సమస్య తీర్చి ప్రజలు ఇతర రాష్ట్రాలు, దేశాలకు వలస బాటలు వెళ్లకుండా అరికట్టాలని వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి జి గురునాథ్ యాదవ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో మూడు లక్షల కోట్లతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని అందులో భాగమైన మూలపేట గ్రీన్ పోర్ట్, పలాస కిడ్నీ




రోగుల పరిశోధన కేంద్రం వల్ల ప్రజలు చాలా ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు, శ్రీకాకుళం జిల్లాకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు ఏమి తీసుకొచ్చారని యాదవ్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ మూడు లక్షల 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు తో రాజధాని అమరావతి నిర్మిస్తున్నామని ప్రకటనలు తప్ప ఇంకేమీ లేదన్నారు, ప్రభుత్వంలో శ్రీకాకుళం జిల్లా సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ శ్రీకాకుళం జిల్లాకు చేసింది ఏముందని నిరుద్యోగులు ఇంకా పెరుగుతున్నారు , ఇతర ప్రాంతాలకు దేశాలకు వలస బాటలు పడుతున్నారు గాని సిక్కోలు ప్రజలకు జరిగిన అభివృద్ధి ,మేలు ఏమీ లేదని, ప్రజలందరిపై ఆర్థిక భారం తప్ప ప్రయోజనం శూన్యమని యాదవ్ విమర్శించారు. నేటికీ 8 దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ వంశధార ప్రాజెక్టు ఇంకా నత్త నడకలో ఉండి పూర్తి కాకపోవడం నేటి ప్రభుత్వ వైఫల్యమే నని అన్నారు, తక్షణమే జిల్లాలోని పెండింగులో ఉన్న అన్ని ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తి చేసి ప్రజల మన్ననలను పొందాలని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు సమకూర్చి విశాఖపట్నం పరిపాలన కేంద్రంగా ప్రాధాన్యత ఇచ్చి , విజయనగరం , శ్రీకాకుళం జిల్లాల సమగ్ర అభివృద్ధికి సరైన కార్యాచరణతో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, సాగునీరు, తాగునీరు నిరుద్యోగం వంటి దీర్ఘకాలిక అంశాలపై దృష్టి కేంద్రీకరించి ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజలు హర్షించే విధంగా పాలన అందించే నాయకులు ప్రజలకు అవసరమని గురునాథ్ యాదవ్ స్పష్టం చేశారు.



## జడ్పీ హైస్కూల్ ఆధునీకరణ పనులు వేగవంతం

**అగనంపూడి (జయ జయహే)**

హై స్కూల్ నూతన ఆధునీకరణ పనులు సందర్శించిన కూటమి నాయకులు. ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రోత్సాహంతో 85 వార్డు మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ కృషితో జివిఎంసి నిధులతో అగనంపూడి హై స్కూల్ ప్రహరీ చుట్టూ సీసీ కాలవ హై స్కూల్లో మెయిన్ గేట్ దగ్గర నుండి హెచ్ఎం ఆఫీస్ వరకు తారు రోడ్డు మరియు యోగా శిక్షణకు సీసీ ప్లాట్ఫారం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కార్పొరేటు పాఠశాలకు దీటుగా పాఠశాల అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారని, ప్రధానోపాధ్యాయులు ఎం కృష్ణారావు నేతృత్వంలో ఉపాధ్యాయుల బృందం ఉత్తమ బోధన తో ఇటీవల పదో తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించారని, ఉత్తమ బోధన, అక్షయపాత్ర మిడ్ మీల్స్, ఉచిత బుక్స్ , పిల్లలకు యూనిఫారం,స్కూల్ బ్యాగులు, షూస్, తల్లికి వందనం పథకం ద్వారా పిల్లలకు నిధులు అందజేయడం జరుగుచున్నది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు ,పాఠశాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని కావున ప్రభుత్వ పాఠశాల లో పిల్లల్ని చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు పలక అచ్యుత్, జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి అప్పారావు, సమాజ సేవకులు బివి సుబ్బారావు, కాంట్రాక్టర్ జాజుల తాతారావు పాల్గొన్నారు.




## మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ఎన్రోల్మెంట్ డ్రైవ్

**కాజులూరు, (జయ జయహే )**

కాజులూరు లో మోడల్ ప్రైమరీ పాఠశాల ఎన్రోల్మెంట్ డ్రైవ్ జిల్లా అధికారిఏ ఎస్ ఓ జోగి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను చేర్పించుటకు ఈ కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న తల్లికి వందనం ,ఉచిత పాఠ్యపుస్తకాలు ,యూనిఫామ్, షూస్ వంటి 21 రకములైన కిట్లు ,అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన గురించి వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలులో జాయిన్ చేసి బలోపేతం చేయాలని కోరారు. ప్రతీవీధిలోని ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ ప్రతీఇంటికి వెళ్ళడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎం ఈ ఓ 1 డేవిడ్ , ఎం ఈ ఓ 2 జాన్ హైస్కూల్ హెచ్ ఎం విష్ణుమూర్తి మోడల్ ప్రైమరీ హెచ్ ఎం దుర్గారావు, కాజులూరు మండల యు టి ఫ్ శాఖ, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వాడపల్లి సామేలు కుటుంబ సభ్యులను పరామర్శించిన పెంద్ర వీరన్న

**కాకినాడ (జయ జయహే)**

ఈనెల 23వ తేదీన కాకినాడ జిల్లా సామర్లకోట గ్రామంలో నివసిస్తున్న సంచారజాతులైన మందుల కులానికి చెందిన వాడపల్లి సామ్యూల్ అనే వ్యక్తిని కొంతమంది గుర్తుతెలియని దుండగులు దాడి చేసి హత్య చేయడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, ఆ పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న సామర్లకోట ప్రాంతానికి వెళ్లి అక్కడ నివసిస్తున్న వాడపల్లి సామ్యూల్ కుటుంబ సభ్యులను కలిసి వారితో మాట్లాడి సామ్యూల్ మృతికి కారణమైన అంశాలపై అడిగి తెలుసుకున్నారు . అనంతరం సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య భగవాన్ తో ఫోన్లో మాట్లాడుతూ వాడపల్లి సామ్యూల్ మృతికి కారణమైన వారిని చట్టపరంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కోరారు సర్కిల్ ఇన్స్పెక్టర్ స్పందిస్తూ తప్పనిసరి బాధ్యత తీసుకుని వాడపల్లి సామ్యూల్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందుల కులస్తుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంద్ర నూకరాజు , పెంద్ర శ్రీను , చుండూరి రాజు, సంచార జాతుల సంఘం నాయకులు సిహెచ్ నాగరాజు , గూడేళ్ళ జేమేశ్ , పెంద్రాల వెంకటరమణా ,వాడపల్లి ప్రసాద్ , స్థానికులు నూకరాజు , వెంకన్న తదితరులు ఉన్నారు



## కందిపూడి గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

**బుచ్చయ్యపేట జయ జయహే**

బుచ్చయ్యపేట మండలం కందిపూడి గ్రామంలో ఇటీవల బదిలీలలో భాగంగా విచ్చేసిన ఎస్సై పి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ. పి .మనోజ్ కుమార్ మాట్లాడుతూ మా పై ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల భద్రత పై ,రోడ్డు భద్రత ఇటీవల జరుగుతున్న సైబర్ మోసాలపై అవగాహన కల్పించి వాటి పై సలహాలు చూచనలు అందించారు. ఆన్లైన్ మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత బ్యాంక్ వివరాలు ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేపట్టాలని తెలిపారు. పోలీసు శాఖ వారితో సహకరిస్తూ ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడిన మాకు సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్ఐపి మనోజ్ కుమార్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



**విజయనగరం (జయ జయహే)**

బారసాల కార్యక్రమంలో లో మొక్కలు బహుకరణ విజయనగరం జిల్లాలో గుర్ల మండలంలో ఉన్న దమరసింగి గ్రామంలో అచ్చుత రావు స్వప్న దంపతుల పుత్రిక బారసాల కార్యక్రమంలో వచ్చిన అతిధులకు 250 మొక్కులు బహుకరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రెడ్డిస్ పౌండిషన్ డిప్యూటీ మేనేజర్ హరిబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు ఇది మంచి కార్యక్రమం అని అందరూ ఈ విధంగా ఆలోచించి పర్యావరణ పరిరక్షణ కోసం భాగస్వాములు కావాలని కొరారు ఈ కార్యక్రమానికి చేపట్టిన అచ్యుత్,స్వప్న దంపతులు ను అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల ప్రసాద్,తవిటినాయుడు, దేవుడు బాబు పాల్గొన్నారు




## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**గోకవరం జయజయహేప్రతినిధి**

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం మండలం తంటికొండ గ్రామంలోని ఉపాధి కూలీలకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది శనివారం ఉచితంగా మజ్జిగను పంపిణీ చేసారు. ప్రస్తుత ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు దాహార్తి తీర్చుడానికి కంబాల శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన అదుబాటులో లేక పోవడంతో ఆయన తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మజ్జిగను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు అమెరికాలో ఉన్నపటికీ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఏ నాయకుడు కూడా చేయని విధంగా మూడు నియోజకవర్గాల్లో సొంత నిధులతో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నెల్లి శ్రీను, శేషగిరి, సూర్య ప్రకాష్, వీరబాబు, సాయి, అభి తదితరులు పాల్గొన్నారు..

## మంచి నీళ్ల కోసం ఖాళీ బిందెలతో ర్యాలీ

### ఎన్టీఆర్ కాలనీలో తీరని నీటి కష్టాల ఇక్కట్లు

**టెక్కలి మే 30 జయ జయహే**

టెక్కలి ఎన్టీఆర్ కాలనీలో వేసవి తాపంతో స్థానికులు మంచినీళ్ల కోసం నా నా ఇబ్బందులు ప డుతుంటే స్థానిక వీధిలోని కుళాయిలను పర్యవేక్షణ లేకుండా నిలుపుదల చేయడం ఆందోళన కలిగిస్తుందని సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో స్థానిక వీధుల్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని సిపిఎం ప్రతినిధి కొల్లి ఎల్లయ్య తెలిపారు. సిపిఎం పోరాటాల ఫలితంగా టెక్కలి పట్టణంలోని అన్ని వీధులకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి కుళాయిలను నేటి కూటమి ప్రభుత్వం ఉన్న కుళాయిలకు నీళ్లు అందించలేకపోవడం భావ్యం కాదని ఇది అధికారుల నిర్లక్ష్యమేనని సిపిఎం ప్రతినిధులు ఆరోపించారు. ఎన్టీఆర్ కాలనీ 5వ లైన్, మందల వీధి కుళాయిల నీళ్లు నిలిచిపోయాయని పైపులైన్లు మరమ్మతులకు గురికావడం వల్ల నీళ్ల సరఫరా తగ్గిందన్నారు సంబంధిత కార్మికులకు సరైన జీతభత్యాలు ఇవ్వకపోవడం ఒక కారణమన్నారు, ఇందుకు ముఖ్య కారణం టెక్కలి గ్రామపంచాయతీ త్రాగునీరు అందించే ఇంజనీరింగ్ విభాగం బలహీనపడమేనన్నారు, దీనికి తోడు పాలకుల అలసత్వం వల్ల ప్రజలకు మంచినీళ్లు అందించలేని పరిస్థితుల్లో ప్రభుత్వ




విభాగాలు ఉన్నాయని సిపిఎం ప్రతినిధులు విమర్శించారు, ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం ప్రతినిధులు హనుమంతు ఈశ్వరరావు, నంబూరు షణ్ముఖరావు, సుబ్రహ్మణ్యం, అబ్రహం స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహో



## పురాతన అశ్వగంధ వల్ల కలిగే ప్రయోజనాలు

(పుట్టా శ్రీనివాసరావు)

అశ్వగంధ ఒక పురాతన ఆయుర్వేద మూలిక.

అశ్వగంధ తీసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఒకసారి తెలుసుకుందాం

ఒత్తిడి, ఆందోళన తగ్గింపు

ఇది శరీరంలో ఒత్తిడిని కలిగించే "కార్టిసాల్" హార్మోన్ స్థాయిలను తగ్గిస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆందోళనను దూరం చేస్తుంది.

మెరుగైన నిద్ర

నిద్రలేమితో బాధపడేవారికి ఇది చాలా మంచిది. నాణ్యమైన నిద్రను ప్రోత్సహించి, అలసటను తగ్గిస్తుంది.

మెదడు పనితీరు పెంపు

జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను మరియు ఆలోచనా శక్తిని మెరుగుపరుస్తుంది.

రోగనిరోధక శక్తి

శరీరంలో తెల్ల రక్తకణాల ఉత్పత్తిని పెంచి, ఇన్ఫెక్షన్లు రోగాల నుండి రక్షిస్తుంది.

సంతానోత్పత్తి ,హార్మోన్ల సమతుల్య పురుషులలో టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచి, లైంగిక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. స్త్రీలలో హార్మోన్ల సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ విధంగా అశ్వగంధ పలు ప్రయోజనాలను చేకూరుస్తుంది.

# గుహుడు: సామాజిక గోడలను దాటిన స్నేహానికి ప్రతీక

**రామాయణంలో గుహుడు అనే నిషాద తెగ రాజు కథ మనకు స్నేహం, సమానత్వం, మరియు మానవతా విలువల యొక్క అసలైన అర్థంను తెలియజేస్తుంది. గుహుడు సాధారణ వేటగాడి వంశానికి చెందిన రాజు అయినప్పటికీ, అతని హృదయం రాజాధిరాజుల కంటే గొప్పది.**




శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు అరణ్యవాసం కోసం ప్రయాణం చేస్తూ గంగానది తీరానికి చేరినప్పుడు, గుహుడు తన భక్తితో, ప్రేమతో, మరియు నిరుపమాన ఆతిథ్యంతో వారిని ఆహ్వానించాడు. ఈ సంఘటన సామాజిక వర్గాల మధ్య మానవ బంధం ఎలా ఉండాలో మనకు నేర్పుతుంది.

### గుహుడు యొక్క ముఖ్య లక్షణాలు

నిబద్ధత :

గుహుడు శ్రీరాముని పట్ల ప్రగాఢ భక్తి మరియు నిబద్ధత చూపించాడు. ఆయనకు శ్రీరాముడు కేవలం అయోధ్యపతి మాత్రమే కాదు --- దేవుడు, స్నేహితుడు, ఆదర్శమూర్తి. శ్రీరాముడు అరణ్యవాసం కోసం వస్తున్నాడని తెలిసినప్పుడు, గుహుడు తన హృదయాన్ని, తన రాజ్యాన్ని, మరియు తన సేవలను సమర్పించాడు. అతను చెప్పిన మాటలు రామాయణంలో చిరస్మరణీయమైనవి: "రామా! నీవు నా గృహానికి రావడం నా జీవితానికి పుణ్యం." ఈ నిబద్ధత స్నేహం ఎంత పావనమైనదో తెలియజేస్తుంది.

వినయం :

గుహుడు రాజు అయినప్పటికీ, తన రాజ్యమనే గర్వం లేకుండా శ్రీరాముని పాదాలు కడిగాడు. ఈ వినయం మనకు ఏమి నేర్పుతుంది అంటే: " మహాత్మత్వం పదవిలో కాదు, హృదయంలో ఉంటుంది ." గుహుడు తన మనసులో శ్రీరామున్ని దేవుడిగా భావించినా, ఆయనతో స్నేహితుడిగా మాట్లాడాడు. ఇది వినయం మరియు సమానత్వం మధ్య సుందర సమన్వయం.

ఆతిథ్యం :

శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు అడవిలో విశ్రాంతి తీసుకునేలా, గుహుడు తన రాజ్యంలోని శ్రేష్ఠమైన వృక్షాలు, నదులు, ఆహారం, మరియు ఆశ్రయం అందించాడు. అతని ఆతిథ్యం కేవలం భౌతిక సేవ కాదు --- అది ప్రేమ, గౌరవం, మరియు దైవభావం కలగలిపిన ఆత్మీయత.

### గుహుడు -- సామాజిక సమానత్వానికి ప్రతీక

గుహుడు ఒక నిషాదుడు --- అంటే సామాజిక క్రమంలో దిగువ వర్గానికి చెందిన వ్యక్తి. కానీ శ్రీరాముడు అతనిని స్నేహితుడిగా స్వీకరించాడు. ఈ సంఘటన సమాజంలో వర్గ, కుల, స్థానం అనే అవరోధాలు మానవ సంబంధాలను అడ్డుకోలేవు అని చూపుతుంది.

శ్రీరాముడు గుహుడుతో కూర్చుని భోజనం చేయడం, అతనితో హృదయపూర్వకంగా మాట్లాడడం --- ఇవన్నీ సమానత్వం యొక్క మహత్తును ప్రతిబింబిస్తాయి. గుహుడు కథ మనకు నేర్పే గొప్ప విషయం ఏమిటంటే: " నిజమైన స్నేహం కులం లేదా స్థాయిపై ఆధారపడదు; అది మనసుపై ఆధారపడి ఉంటుంది ."

### ఆధునిక ప్రపంచంలో గుహ ప్రాసంగికత

సామాజిక సమానత్వం: నేటి సమాజంలో ఇంకా కులం, జాతి, వర్గం అనే భేదాలు కొనసాగుతున్నాయి. గుహుడు కథ మనకు చూపిస్తుంది --- ఈ గోడలను కూల్చడానికి మానవత్వం మరియు ప్రేమ మాత్రమే సాధనం. శ్రీరాముడు గుహుడును ఆలింగనం చేసిన క్షణం మనకు సార్వభౌమ మానవతా పాఠం నేర్పుతుంది.

స్నేహంలో స్వార్థం లేకపోవడం: గుహుడు శ్రీరామునితో చేసిన స్నేహం లో ప్రయోజనం లేదు, భక్తి మాత్రమే ఉంది. నేటి ప్రపంచంలో స్వార్థం ఆధారమైన సంబంధాలు పెరుగుతున్నప్పుడు, గుహ కథ మనకు నిస్వార్థ స్నేహం యొక్క పవిత్రతను గుర్తుచేస్తుంది.

సేవ మరియు సహకారం యొక్క విలువ: గుహుడు శ్రీరాముని అరణ్య ప్రవేశానికి సహాయపడినప్పుడు, అతని సేవ ధర్మానికి భాగస్వామ్యం అయింది. ఆధునిక సమాజంలో కూడా, సహకారం మరియు నిస్వార్థ సేవ --- మానవ సమాజాన్ని నిలబెట్టే విలువలు.

### గుహుడు-- స్నేహం యొక్క నిష్కల్మష స్వరూపం

శ్రీరాముడు గుహుడుతో చేసిన స్నేహం దైవం మరియు మానవుడు మధ్య ఉన్న బంధానికి ప్రతీక. ఇది మానవ సంబంధాల్లో భక్తి మరియు సమానత్వం రెండూ సహజంగా ఉండగలవని చూపిస్తుంది. గుహుడు చెప్పినట్లు: " రామా! నీవు నాకు స్నేహితుడవు, నేను నీ సేవకుడను కాదు ." ఈ మాటలు ఆధ్యాత్మికతతో పాటు మానవ సమానత్వాన్ని ప్రతిఫలిస్తాయి.

గుహుడు జీవితం మనకు స్నేహం, వినయం , మరియు సమానత్వం అనే మూడు అచంచలమైన విలువలను నేర్పుతుంది. శ్రీరాముడు గుహుడును ఆలింగనం చేసిన ఆ క్షణం మనిషి చరిత్రలో కుల, వర్గ, స్థాయి అనే బంధనాలను దాటిన ఒక ఆధ్యాత్మిక క్షణం . నేటి విభజనలతో నిండిన ప్రపంచంలో, గుహ కథ మనకు స్పష్టమైన పాఠం ఇస్తుంది: " మానవుడు మానవుడే; భేదం హృదయంలో కాదు, మన దృష్టిలో ఉంటుంది ."

గుహుడు మనకు స్మరణీయుడు --- ఎందుకంటే అతను స్నేహం ద్వారా సమానత్వం సాధించాడు, ప్రేమ ద్వారా దైవాన్ని పొందాడు.


ప్రొఫెసర్ విశ్వేశ్వర రావు చెనమల్లు



# తెలంగాణ ప్రజాక్షేత్రంలో అక్షర చైతన్యం కాళోజీ

(సి.హెచ్.ప్రతాప్)

**ప్రజాకవి కాళోజీ నారాయణరావు తెలంగాణ సాహిత్య చరిత్రలో, స్వాతంత్ర్య పోరాటం మరియు సామాజిక సంస్కరణల రంగంలో అత్యంత ప్రభావవంతమైన మహానీయుడు. నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కుపెట్టి, ప్రజాహక్కుల కోసం నిష్కపటంగా పోరాడిన అచంచల వీరుడు. రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ 1914 సెప్టెంబర్ 9న కర్నాటక బీజాపూర్ జిల్లా రట్టిహళ్లి గ్రామంలో జన్మించారు. ఆయన హన్మకొండలో స్థిరపడి, విద్యార్థి దశ నుంచే సామాజిక, రాజకీయ ఉద్యమాలలో సక్రియంగా పాల్గొన్నారు. ఆర్యసమాజం, రాష్ట్ర కాంగ్రెస్, ఆంధ్ర మహాసభలలో క్రియాశీలక సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. మహాత్మా గాంధీ, జయప్రకాశ్ నారాయణ్ ఆదర్శాల ప్రభావంతో స్వాతంత్ర్య పోరాటంలో పూర్తి మనస్సుతో చేరారు. 1930ల ప్రారంభంలోనే గ్రంథాలయ ఉద్యమంలో భాగమై అక్షరాస్యత పెంపునకు, పఠన సంస్కృతి వికాసానికి కృషి చేశారు.**



నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా రచనలు చేసినందుకు ఆయన జైలు శిక్ష అనుభవించారు. జైలు గోడల మధ్య కూడా ఆయన కలం ఆగలేదు. ప్రజాస్వామ్య స్వరం వినిపిస్తూ నియంత పాలన ముగిసిపోతుందని హెచ్చరిస్తూ సాగిన రచనలు ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చాయి. నా గొడవ పేరుతో వెలువడిన ఆయన కవితా సంకలనాలు ప్రజా హృదయాలను కదిలించాయి. కాళోజీ కథలు, పరమాత్మ కథ, జీవన గీత వంటి ఎన్నో విశిష్ట రచనలు ఆయన కలం నుండి జాలువారాయి. వీటితో పాటు అణా కథలు, ఋతుచక్రం, కాళోజీ కవితలు, వివేకానంద శిఖరారోహణం, లంకాదహనం మరియు భరతమాత వంటి ప్రసిద్ధ రచనలు ఆయన సృజనాత్మకతకు నిదర్శనాలుగా నిలిచాయి. ఆయన ఆత్మకథ 'ఇదీ నా గొడవ' 1995లో విడుదలై, ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టింది. కేవలం సాహితీవేత్తగానే కాకుండా, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే గొంతుకగా ఆయన నిలిచారు. అన్యాయాన్ని ఎదిరించిన వాడే నా వాడు అనే నినాదంతో జీవించారు.

సామాజిక, సాహిత్య రంగాలలో చేసిన అత్యుత్తమ సేవలకు గాను ఆయనను భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మవిభూషణ్ అవార్డుతో ప్రభుత్వం సత్కరించింది. కాకతీయ విశ్వవిద్యాలయం 1992లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రజల హృదయాలలో నిలిచినందుకు ఆయనకు 'ప్రజాకవి' బిరుదు లభించింది. ప్రజాకవి జ్ఞాపకార్థం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళోజీ పుట్టిన రోజైన సెప్టెంబర్ 9వ తేదీని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఇది వారి సాహిత్య సేవకు, మాతృభాషాభిమానానికి దక్కిన గొప్ప గౌరవం. తెలంగాణ వైద్య విశ్వవిద్యాలయానికి ఆయన పేరును నామకరణం చేయడం జరిగింది.

కాళోజీ జీవితం ఆదర్శప్రాయమైనది. ఆయన మరణానంతరం తన శరీరాన్ని కాకతీయ వైద్య కళాశాల విద్యార్థుల పరిశోధనల కోసం దానం చేసి, మరణంలోనూ సమాజానికి ఉపయోగపడ్డారు. ఈ ఉదాత్తమైన చర్య ఎంతో మందిని సామాజిక సేవ వైపు ప్రేరేపించింది. ఆయన దేశభక్తి, సమానత్వ దృష్టితో కూడిన రచనలు ఇప్పటికీ సమాజాన్ని చైతన్యపరుస్తూనే ఉన్నాయి. నిజాం రాజుల కాలంలో ఉర్దూ అధికార భాషగా ఉన్నప్పుడు, తెలుగు భాషా రక్షణ కోసం, అస్తిత్వం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది. ప్రాంతీయ భేదాలు లేకుండా అన్యాయం ఎక్కడ జరిగినా స్పందించే గుణం ఆయనది. రాజకీయ నాయకుల వైఖరిని, సమాజంలోని అసమానతలను తన కవిత్వం ద్వారా తీవ్రంగా విమర్శించేవారు. సామాన్యుడి భాషలోనే కవిత్వం రాయాలని నమ్మిన కాళోజీ, సరళమైన పదాలతోనే విప్లవాత్మక భావాలను పండించారు. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అనే వాక్యానికి నిలువెత్తు రూపంగా జీవించిన కాళోజీ నారాయణరావు జీవితం, నిరంతర శ్రామిక పోరాటం భావి తరాలకు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.



## త్యాగమంటే తనను తను సమర్పించుకోవడం

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

### భక్తిశ్రద్దలతో ముగిసిన ధార్మిక కార్యక్రమాలు

సి బెళగల్ (జయ జయహే)

శిబి చక్రవర్తి ఒక పావురాన్ని కాపాడటానికి తన శరీర మాంసాన్నే తూకంలో పెట్టినట్లే, నిజమైన త్యాగి తనకంటే ధర్మాన్ని, ప్రజాహితాన్ని, భూతదయను, ప్రేమను గొప్పగా భావిస్తాడని పరుల రక్షణ కోసం తన స్వార్థాన్ని, తన సుఖాన్ని, అవసరమైతే తన శరీరాన్నికూడా అర్పించగల మహోన్నతమైన భావమే నిజమైన త్యాగమని, శిబి చక్రవర్తి, రంతిదేవుడు, బలిచక్రవర్తి మొదలైనవారు నిజమైన త్యాగధనులని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సి.బెళగల్ మండలం, పోలకల్ గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరయ్యస్వామి సర్వజ్యోతి పీఠం పీఠాధిపతి వి. రాజారత్నం, శ్రీకృష్ణ మందిరం అర్చకులు ఆవుల తిక్కన్న, జి. సోమప్ప, వై. వేంకటేశ్వర్లు, వై. శోభన్ బాబు, వై. శేఖర్, ఎ. దస్తగిరి, వై. గోపాల్, తపాల వెంకటేశ్, జె. సుంకన్న, డి. పరశురాముడు, డి. మల్లేశ్, బి. శ్రీనివాసులు, భజన మాష్టరు అల్లీసాబ్, ఎ. చిన్నబసన్న, ఎ. పెద్దబసన్నతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందించారు.

# రైతు హక్కులకై ... సమర శంఖారావం

### రైతు వ్యతిరేక విధానాలపై కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి ...

### రుణభారం నుండి రైతాంగాన్ని రక్షించాలి ...

### జూన్ ఒకటిన ఛలో కలెక్టరేట్

### ఏ.పి. రైతు సంఘం పిలుపు

**చోడవరం : మే 30, జయ జయహే**





కేంద్ర, రాష్ట్ర అధికార ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేఖ విధానాలను విడనాడాలని, రైతు హక్కులకై ఏ.పీ రైతు సంఘం ఆధ్వర్యంలో ... సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపుమేరకు జూన్ 1న నిర్వహించ తలపెట్టిన “సమర శంఖం” పేరుతో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అణగారి పోతున్న అధికార ప్రభుత్వాల చర్యలతో అణచివేయబడుతున్న రైతు హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదామని, రైతు రుణాలను మాఫీ చేసి, రుణ భారం నుండి రైతాంగానికి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు బ్రతికితేనే దేశం బ్రతకగలదని, పాలకులు, అధికారులు గుర్తించాలని, రైతే రాజు అన్నమాట వాస్తవానికి చేర్చాల్సిన బాధ్యత అధికారులు, పాలకులదే అని స్పష్టం చేశారు. రైతాంగానికి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా సాగునీటి కాలువల మరమ్మత్తులు, పూడికతీత, చెక్ డ్యాములు రిజర్వాయర్ల వద్ద తుప్పు పట్టిన గేట్లకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలనీ, రైతులు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, సంక్షోభంలో పడిన ఉద్యానవన రైతులను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు. అలాగే రైతాంగానికి రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేయాలనీ, 90 శాతం సబ్సిడీతో రైతాంగానికి అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగు మందులు అందించాలనీ, అన్నదాత సుఖీభవ సహాయాన్ని రూ.50,000లకు పెంచాలన్నారు. అలాగే వ్యవసాయానికి లీటరు డీజిల్ రూ.35 లకు అందజేయాలనీ, రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎం.ఎస్. పి) హామీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పరికరాలు రైతాంగానికి సబ్సిడీ ధరల్లో అందించాలని కోరారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా, సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలకు రక్షణ కల్పించేందుకు భీమా సదుపాయాలు మెరుగుపరచాలన్నారు. పంట నష్టాలను తక్షణమే అందజేయాలని అధికార ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఎరువుల అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా రైతులు పై నిఘా పెట్టడం దుర్మార్గమని తెలిపారు. ఎరువుల సబ్సిడీలు తగ్గించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గడిచిన రెండు సంవత్సరాలుగా బడ్జెట్లో కోతలు పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలు తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు అమాయక రైతాంగం పై నేరం మోపడం బాధాకరమన్నారు. కార్మిక, కర్షకుల సహకారంతో రాష్ట్రంలో అగ్ర పదంలో నడుస్తున్న అనకాపల్లి జిల్లాలోని ది.చోడవరం కో ఆపరేటివ్ సుగర్స్ (గోవాడ) ను మూసివేసి, లక్షలాది వ్యవసాయ కుటుంబాల జీవనోపాధిని అధికార కూటమి ప్రభుత్వం దెబ్బతీసిందని తెలియజేశారు. 2024 - 25 క్రషింగ్ సీజన్లో కార్మిక, కర్షకులకు బకాయి పడ్డ సుమారు రూ.30 కోట్లు తక్షణమే చెల్లించాలన్నారు. రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, దళారీ వ్యవస్థను రూపుమాపాలని కోరారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలతో అధికార ప్రభుత్వాలు కార్పొరేట్లు, దళారీలకు కొమ్ము కాస్తున్నాయే తప్ప, ఉత్తుత్తి ఊరగాయి పథకాలతో ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ ప్రజా సంక్షేమం, ఆర్థిక లబ్ధిని చేకూర్చ లేకపోతున్నాయని విమర్శించారు. రైతు బ్రతికితేనే దేశం బ్రతకగలదని అధికారులు, ప్రభుత్వం తక్షణమే గుర్తించాలన్నారు. జూన్ 1న జిల్లా కలెక్టరేట్ వద్ద రైతు హక్కులకై నిర్వహించ తలపెట్టిన సమర సంఘం కార్యక్రమానికి కార్మిక, కర్షక సంఘాలు, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు, రైతు కూలీ సంఘాలు తదితరులు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.



## జూన్ 1న కాకినాడ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

### తుని నియోజకవర్గంలో పర్యటించనున్న సీఎం:

### ప్రజావేదిక ద్వారా ప్రజలతో నేరుగా మమేకం.

### భద్రత, సౌకర్యాలపై అధికారులతో సమీక్షించిన ఎంపీ సానా

**విజయవాడ/ కాకినాడ, మే 30 (జయ జయహే )**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల జూన్ 1వ తేదీన కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో తుని మండలం చామవరం గ్రామంలో సీఎం పర్యటన కోసం యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది.

**ప్రత్యేక ఆకర్షణగా ‘ప్రజావేదిక’**

ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగనున్న ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా, చామవరం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ‘ప్రజావేదిక’ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీఎం ప్రత్యేక సమయాన్ని కేటాయించనున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘ఎన్టీఆర్ భరోసా’ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు

రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్‌తో కలిసి శనివారం చామవరం గ్రామంలో పర్యటించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక నిర్మాణం, భారీ బహిరంగ సభకు వచ్చే ప్రజల కోసం కనీస సౌకర్యాలు (నీరు, నీడ, పార్కింగ్) యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా, పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎస్పీని కోరారు. ముఖ్యమంత్రి రాకతో తుని నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. సీఎం పర్యటనలో భాగంగా పార్టీ క్యాడర్‌తో ప్రత్యేక సమావేశం కూడా ఉండటంతో, నియోజకవర్గంలోని ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీ స్థాయిలో తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారు. పర్యటనను విజయవంతం చేసే బాధ్యతను పార్టీ స్థానిక నాయకత్వం భుజాన వేసుకుంది. ఈ పర్యవేక్షణలో ఇంచార్జ్ ఎస్పీ రాహుల్ మీనా, జేసీ అపూర్వ భరత్, పెద్దాపురం ఆర్డీవో, డీఎస్పీ తిలక్, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఈశ్వరుడు తదితర రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ నాయకులు మోతుకూరి వెంకటేష్, మండల పాక్స్ అధ్యక్షుడు పోలిశెట్టి రామలింగేశ్వరరావు జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌తో కలసి పర్యటించి ఆక్రమణలు తొలగిస్తాం...!

### - అందరికీ ఇళ్లు ఇస్తాం... చెరువులు గెడ్డలు ఆక్రమించుకోవద్దు.

### - ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం

### - పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల

**పెందుర్తి, మే 30, జయ జయహే :**

త్వరలోనే జిల్లా కలెక్టర్‌తో కలసి పెందుర్తిలోని ఆక్రమణలన్నింటినీ పరిశీలించి ఆక్రమణలని తేలితే వాటిని తొలగించే చర్యలు చేపడతామని పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు అన్నారు. శనివారం జీవీఎంసీ 97 వార్డు సుజాతనగర్ లోని కార్మిక నగర్ చెరువు, తమ్మివాని చెరువు సహా పలు ప్రాంతాల్లో చెరువు గర్భాలు, గెడ్డవాగులు, ప్రభుత్వ భూముల్లో జరిగిన ఆక్రమణలను పరిశీలించారు. పెందుర్తి జోనల్ కమిషనర్ శంకర్రావు, మండల రెవెన్యూ అధికారి ఇంటి వెంకట అప్పారావు, జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ రామలింగారెడ్డి, పోలీస్ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులతో ఆయన పర్యటించి అక్కడ జరిగిన ఆక్రమణలు పట్ల తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. కార్మిక నగర్ చెరువు మొత్తం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని, ఈ పరిస్థితిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అలాగే ఆయా ప్రాంతాల ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అర్హులైన అందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెలో మూడు సెంట్లు స్థలం ఇవ్వడంతో పాటు నిధులు మంజూరు చేసి సొంతిల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పిస్తోందని, అయినా చెరువు గర్భాలు, గెడ్డలు ఆక్రమించడం దారుణన్నారు. చెరువు గర్భాలు, గడ్డల్లో ఎలాంటి బిల్డింగ్ ఉన్న అధికారులు తొలగిస్తారని స్పష్టం చేశారు. ప్రభుత్వ సహకారంతో సొంతిల్లు కట్టుకొని పక్కా పట్టా పొందడం మంచిదని ప్రజలకు ఉద్బోధించారు.

## మెగా డీఎస్సీపై వైసీపీ ఆరోపణలు నిరాధారం

### నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, మే 30, జయ జయహే :**



మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, ఐదేళ్లపాటు ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని వారు ఇప్పుడు మెగా డీఎస్సీపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మంది యువతకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిందన్నారు. ఉద్యోగాలు ఇవ్వలేని వారు, ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం హాస్యాస్పదమని విమర్శించారు. మెగా డీఎస్సీ పూర్తిగా పారదర్శకంగా, మెరిట్ ప్రాతిపదికన నిర్వహించబడిందని, మార్కులు, ర్యాంకులు, ఎంపికల వివరాలన్నీ బహిరంగంగా ప్రకటించిన తర్వాత కూడా అక్రమాలంటూ మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని అన్నారు. డీఎస్సీలో అవినీతి జరిగిందని ఆరోపించే వారు ఆధారాలు చూపాలని, నిరాధార ఆరోపణలతో యువతను గందరగోళానికి గురిచేయొద్దని సూచించారు. ఏడాది క్రితమే నియామకాలు పూర్తయిన తర్వాత ఇప్పుడు అక్రమాలంటూ డ్రామాలు చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగు నింపిన మెగా డీఎస్సీని అపవాదులతో మసకబార్చే ప్రయత్నాలను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.



## మద్ది ఆలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**జంగారెడ్డిగూడెం -(జయ జయహే)**

గురవాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం కు 11 మందితో కూడిన ధర్మకర్తల మండలిశనివారం ప్రమాణస్వీకారం చే శారు. ఆలయ ప్రాంగణం లో జరిగిన కార్యక్రమం లో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, కొవ్వూరు శాసన సభ్యుడు ముప్పిడి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. మొదట సభ్యులుగా రాజాన సత్యనారాయణ , ఓబిళ్ళనేని సూర్యభవానీ, చింతపల్లి రత్నసురేష్, ధూళిపాళ్ల ప్రభాకరరావు, వల్లూరి సునీత, జగన్నాధం వెంకటమ్మ, తిరుమలశెట్టి నాగ వరలక్ష్మి అనీల దూనబోయిన నారాయణమూర్తి,గెడా దుర్గా హరిసాగర్, నడిపల్లి విధ్యాధర్ ఆరుగొల్లు సావిత్రి మద్ది దేవస్థానం ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారంచేశారు . వీరితో పాటు దేవస్థానం సీనియర్ అర్చకులు వేదాంతం వెంకటాచార్యులు వారు ఎక్స్ అఫిషియో మెంబరుగా ప్రమాణ స్వీకారం చేశారు.దేవస్థాన కార్యాలయం లో జరిగిన అత్యవసర ధర్మకర్తల మండలి సమావేశంలో ధర్మకర్తల మండలి అద్యక్షునిగా రాజాన సత్యనారాయణ (పండు) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు గౌరవ సొంగా రోషన్ కుమార్ గారు, కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.అనంతరం జరిగిన అభినందన కార్యక్రమానికి తాడేపల్లిగూడెం శాసన సభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్, మాజీ లోక్ సభ సభ్యురాలు తోట సీతామహాలక్ష్మి ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు. ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన పర్యవేక్షణ లో ఈ కార్యక్రమంజరిగింది.

**మద్ది ఆదాయంరూ 2.33 లక్షలు**

మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం లో ఉదయం నుండి ఆలయ ముఖ మండపం నందు పంచామృతఅభిషేకం ఆలయ అర్చకులు, వేద పండితులు,నిర్వహించారు. నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా మద్యాహ్నం 3.00 గంటలవరకు శ్రీ స్వామి వారి ఆలయానికి వివిధ సేవల రూపేణా రూ.2,33,958/- లు సమకూరినట్టు ఇఓ తెలిపారు.. స్వామి వారి నిత్యాన్నదాన సత్రం లో సుమారు 4200 మంది భక్తులకు అన్నదానం చేసినట్టు అసిస్టెంట్ కమీషనరు కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలిపారు..



## మైచర్లపాలెంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**చోడవరం : మే 30,జయ జయ హే**

చోడవరం మండలం మైచర్ల పాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం అంబేద్కర్ మిషన్ ఇండియా వ్యవస్థాపకులు, మాజీ డిజిపి పీ.వీ సునీల్ కుమార్ ఆవిష్కరించారు. అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కమిటీ సభ్యులు,మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అంబేద్కర్ మిషన్ ఇండియా వ్యవస్థాపకులు సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావుల్లో ఒకరైన అంబేద్కర్ పుట్టిన గడ్డపై మనం ఉండడం ఎంతో ధన్యమని తెలియజేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసే రాజ్యాంగాన్ని ఆనాడే రచించిన ప్రపంచ మేధావి విగ్రహం వాడవాడలా ఉండడం ఆయనకు మనం ఇచ్చే నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు బూరె మాణిక్యం, బూరె కనక నరసింహం, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీవారి అఖండ భజనలో పాల్గొన్న సాయి భజన మండలి

**మాడుగుల మే 30 జయ జయహే**

ఈరోజు ప్రతి ఒక్కరు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో సేవ చేయాలని కోరుకుంటున్నారు. తద్వారా స్వామి వారి ఆశీస్సులు పొంది నేరుగా దర్శన భాగ్యం పొందేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఆ విధంగానే టిటిడి వారు కూడా సేవాగుణం,ఉత్సాహంతో ఉన్న భక్తులకు అవకాశం కల్పిస్తున్నారు. దాంట్లో భాగంగానే మాడుగుల మండలం కింతల, కింతలి వల్లపురం సాయిబాబా భజన మండలి వారు శనివారం తిరుమలలో జరిగిన శ్రీవారి అఖండ భజన కార్యక్రమంలో పాల్గొని అఖండ హరినామ సంకీర్తన చేశారు. ఉదయం రాత్రి రెండు విడుదలగా వారికి అవకాశం కల్పించారనీ , ఈ సందర్భంగా స్వామివారి దర్శన భాగ్యం కూడా కలిగిందని సాయి భజన మండలి ప్రతినిధి హరి తెలిపారు.

## నేడు సిద్ధి వినాయక స్వామి వారి 13వ వార్షికోత్సవ వేడుకలు

**మాడుగుల మే 30 జయ జయహే**



మాడుగుల హైస్కూల్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ శనివారం తెలిపింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించబడునని తెలిపారు. కాబట్టి భక్తులు, పుర ప్రజలు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదల స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

For a pure tomorrow.. జయహో

# సమగ్రంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే




## 29వార్డులో వైసిపి దక్షిణ బూత్ ఏజెంట్లకు శిక్షణ

### హాజరైన ముఖ్య నాయకులు కేకే రాజు, వాసుపల్లి

**విశాఖపట్నం, మే 30, జయ జయహే :**

విశాఖ మహా నగర దక్షిణ నియోజకవర్గం దక్షిణ బూత్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమంతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎసఐఆర్) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జరిగింది. దక్షిణ వైఎసఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షుడు పీతల వాసు అధ్యక్షతన శనివారం జగదాంబ జంక్షన్ రమేష్ కన్వెన్షన్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, రాష్ట్ర పార్టీ సెక్రెటరీ కోఆర్డినేషన్ హర్ష రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోమటి శ్రీను,జిల్లా అధ్యక్షులు కేకే రాజు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, హాజరయ్యారు. వైసీపీ బూత్ ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమం, ఎసఐఆర్ ఓటర్ల ప్రత్యేకసమగ్ర సవరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొన్ని ముఖ్యమైన అంశాలను బి ఎల్ ఏ ల కు, వైసీపీ శ్రేణులకు వివరించారు. ఈ సందర్భంగా నియోజవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ నగర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణలో జరుగుతున్న అవకతవకలపై ప్రతి బూత్ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే పేరుతో కొన్ని రాష్ట్రాల్లో భారీ ఎత్తున ఓట్లు తొలగింపు చేశారని.. ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఎస్ ఐ ఆర్ సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఎన్నికల్లో గెలుపు బూత్ స్థాయి నిర్వహణపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఎసఐఆర్ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. 10 నుండి 20 ఏళ్లలోపు ఒకసారి వచ్చే ఈ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను బాధ్యతాయుతంగా సర్వే చేయాలన్నారు. బూత్ ప్రెసడెంట్స్,జిల్లా అనుబంధ సంఘాల, సౌత్ అనుబంధ సంఘాల,వార్డ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## "పెద్ది" ప్రమోషనల్ మెగా టూర్... మాస్ జాతర

**విజయనగరం, శనివారం, మే 30: (జయ జయహే )**

పెద్ది ప్రమోషనల్ మెగా టూర్ - కార్ మాస్ జాతర"వన్ సి మీడియా" మరియు విజయనగరం జిల్లా మెగా ఫ్యామిలీ అభిమానుల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఉత్తరాంధ్ర ఇలవేల్పు "శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెల" దగ్గరకు "పెద్ది కార్" ఆగమనం జరిగింది. ముందుగా రామనారాయణం లోను మరియు శ్రీ పైడితల్లి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీన్మార్, కాంగో డప్పులతో.. టపాసులు కాల్చి భారీ బైక్ ర్యాలీని అమ్మవారి కోవెల నుండి వయా: గంటస్తంభం, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, పెద్ద చెరువు (రామానాయుడు) రోడ్డు, మీదుగా ఎన్.సి.ఎస్. థియేటర్ కు చేరుకుంది. అనంతరం ఎన్.సి. ఎస్. థియేటర్ వద్ద "పెద్ది మూవీ మెగా వేడుకల్లో" భాగంగా కేక్ కటింగ్ చేసి, మెగా అభిమానులంతా స్వీట్స్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మెగా ఫ్యామిలీ అభిమానులు, జనసేన శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

## విశాఖ అభివృద్ధికి కేంద్రం రూ.1500 కోట్ల ప్రాజెక్టులు

### అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద మంజూరు

### నగర అభివృద్ధికి కేంద్రం భారీ అవకాశం కల్పించిందన్న ఎంపీ శ్రీ భరత్

**విశాఖపట్నం, మే 30, జయ జయహే :**



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.50 వేల కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద విశాఖపట్నానికి రూ.1,500 కోట్ల విలువైన మూడు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మంజూరయ్యాయని విశాఖపట్టణం ఎంపీ ఎం. శ్రీభరత్ తెలిపారు. ఈ ప్రాజెక్టులు నగర భవిష్యత్ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు పెరుగుతున్న వలసలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నగరాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం కింద విశాఖపట్నంలోని మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, 24 గంటల తాగునీటి సరఫరా, నగరవ్యాప్తంగా బల్క్, సెమీ బల్క్ వాటర్ సప్లై వ్యవస్థల అభివృద్ధికి రూ.1,500 కోట్ల ప్రాజెక్టులు మంజూరయ్యాయని వెల్లడించారు. ప్రాజెక్టులు మంజూరైన తర్వాత వాటి అమలు వేగవంతం చేయడంపై దిశా సమావేశంలో ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. నిధుల సమీకరణతో పాటు పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంపైనే ప్రధాన దృష్టి పెట్టామని పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన పలు తాగునీటి, మౌలిక వసతుల ప్రాజెక్టులను తిరిగి పునరుద్ధరించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో నిలిచిపోయిన పథకాలకు కొత్త రూపకల్పనతో నిధులు సమీకరించి ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.



## ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై ఎమ్మెల్యే బండారుకు వినతి పత్రం

### ప్రైవేట్ పాఠశాల ప్రతినిధులు

**కే.కోటపాడు, మే 30,(జయ జయహే )**

మాడుగుల నియోజకవర్గ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కి మాడుగుల నియోజకవర్గం డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, యు డి ఐ ఎస్ సి పోర్టల్‌లో నమోదైన విద్యార్థులను సంబంధిత ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు సమాచారం ఇవ్వకుండా ట్రాన్స్‌ఫర్ రిక్వెస్టులు సృష్టించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం వల్ల ప్రైవేట్ విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.అలాగే, ఎప్పుడూ లేని విధంగా అదనపు 40 ప్లస్ విద్యార్థుల బలం, అదనపు సెక్షన్లు తప్పనిసరిగా కలిగి ఉండాలనే ఆదేశాలు ముఖ్యంగా బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు విద్యా వ్యవస్థకు రెండు కళ్ల వంటివని, అందువల్ల ప్రైవేట్ విద్యాసంస్థల పట్ల వివక్ష చూపకుండా సమాన దృష్టితో చూడాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలల అడ్మిషన్లపై అనవసర జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల స్వేచ్ఛాయుత ఎంపికకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజక వర్గ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సెక్రటరీ రామ పాపారావు,అనకాపల్లి జిల్లా ట్రెజరర్ రామ కృష్ణ , టాస్క్ పోర్స్ మెంబెర్ బివీఎస్ వేణు , వివిధ స్కూల్ ల కరస్పాండెంట్లు మరియు పలువురు పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కడుతులలో ఎలుగుబంటి హల్‌చల్

### భయాందోళనలో గ్రామస్తులు

**ముంచంగిపుట్టు, జయ జయహే**

మండలంలో గల పనసపుట్టు పంచాయతీ, కడుతుల గ్రామ సమీపంలో శనివారం ఉదయం ఎలుగుబంటి హల్ చల్ చేసింది. ఎన్ఆర్ఈజీఎస్ పనుల కోసం వెళ్లిన ఉపాధి కూలీలకు ఎలుగుబంటి ఎదురై కలకలం సృష్టించింది. గ్రామ సమీపంలో గల జీడి తోటలో సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేశాయి. ఉపాధి హామీ కూలీలు ఎలుగుబంటిని తరుముటకు ప్రయత్నించగా అవి భయపడకుండా ఉపాధి కూలీల వైపు రావడంతో అందరూ భయాందోళనతో పారిపోగా, గ్రామంలో యువకులు కర్రలు పట్టుకొని కేకలు వేస్తూ ఎలుగుబంటినీ తరుమగా అవి గ్రామ సమీపంలో గల అడవిలో పారిపోయింది. అయితే అడవిని వదిలి జనావాసాల్లోకి వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని, సంబంధిత అటవీశాఖ అధికారులు స్పందించి ఎలుగుబంటిని బంధించాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ధూళిపుట్టు, చిల్లీపుట్టు, బరడ సరిహద్దు గ్రామాల్లో శనివారం ఆ ఎలుగుబంటి సంచరించినట్లు పలువురు తెలిపారు. మామిడి పండ్లు, జీడి మామిడి సీజన్ కావటంతో ప్రజలు గుంపులుగా కలిసి వెళ్లడం ఉత్తమమని, ఎలుగుబంటి సంచారం వల్ల గ్రామంలో కలకలం రేగుతుండగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ పెద్దలు సూచిస్తున్నారు.




## మలేరియా వ్యతిరేక మాసోత్సవాలను జయప్రదం చేయండి

### మలేరియా అధికారి డాక్టర్.బి.ప్రభావతి, ఏడీ మనోరమలు

**మద్దిలపాలెం:(జయ జయహే )**

మలేరియా వ్యతిరేక మాసోత్సవాలను ఈనెల1 తేదీ నుంచి నెలాఖరువరకూ అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ఆరోగ్య కేంద్రాలు, మలేరియా యూనిట్‌లలో నిర్వహించి జయప్రదం చేయాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ బి.ప్రభావతి, అసిస్టెంట్ డైరెక్టర్ ఎంటమాలజీ పి.మనోరమలు పిలుపు నిచ్చారు. మలేరియా మాసోత్సవాలకు సంబంధించి పోస్టర్‌ను శనివారం కార్యాలయంలో వారు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మలేరియా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలోకి తీసుకు వెళ్లి వారి చైతన్యవంతులు చేయాలని పిలుపు నిచ్చారు. ర్యాలీలను, అవగాహన సదస్సులను విరివిగా నిర్వహించాలని వారు సూచించారు. సామూహిక సమావేశాలలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది భాగా స్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి వరప్రసాద్ రెడ్డి,బయాలజిస్ట్ సాంబమూర్తి, సబ్‌యూనిట్ అధికారులు నగేష్ పట్నాయిక్, శేషుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంటా చొరవతో రేవళ్లపాలెం రోడ్డు పనులు ప్రారంభం


**మధురవాడ, జయ జయహే**



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో పెండింగ్ లో ఉన్న రేవళ్లపాలెం 80 అడుగులు మెయిన్ రోడ్డు విస్తరణ పనులు మొదలయ్యాయి. శనివారం ఈ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన ఎన్నో ఏళ్లుగా రోడ్డుపై ఉండిపోయిన డెబ్రీస్ ను తొలగించాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణలో 32 మంది స్థలాలు పోతాయని జీవీఎంసీ అధికారులు గుర్తించారు. 28 మంది స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ లు ఇచ్చారు. వివిధ కారణాలు చూపించి మిగిలిన ఆరుగురు స్థలాల వారికి ఇవ్వలేదు. దీంతో రోడ్డు పనులు ఆ ప్రాంతంలో నిలిచిపోయాయి. రోడ్డుకు ఇరువైపులా డెబ్రీస్ తో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయి. ఏడాదిన్నర క్రితం సంపత్ కుమార్ కమిషనర్ గా ఉన్నప్పుడు టీడీఆర్ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినప్పటికీ ఆయన బదిలీ కావడంతో రోడ్డు పనులు నిలిచిపోయాయి. ఎమ్మెల్యే చొరవతో ఆ తర్వాత 3 పెండింగ్ టీడీఆర్ లను జీవీఎంసీ అధికారులు విడుదల చేయగా, నాగోతి వెంకట్రావు, నాగోతి ఎల్లారావు, దేవర తాతబాబు ల టీడీఆర్ వ్యవహారాన్ని తేల్చకుండా వదిలేశారు. ఏళ్ల తరబడి రేవళ్లపాలెం రోడ్డు పనులు నిలిచిపోవడంపై గంటా అసంతృప్తి వ్యక్తం చేసి ఆ పాఠంలో పర్యటించారు. మిగిలిన మూడు టీడీఆర్ ల విడుదలకు బాధ్యత తాను తీసుకుంటానంటూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇవ్వడంతో మూడు స్థలాల యజమానులు కూడా ముందుకు వచ్చారు. డెబ్రీస్ ను దగ్గరుండి జేసీబీ లతో తీయించారు. జెడ్సీ అయ్యప్ప నాయుడు, ఏసీపీ షబ్నాన్ శాస్త్రి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, వాండ్రాసి అప్పలనాయుడు ,శాఖారి శ్రీనివాస్, లొడగల జానకిరామ్, నాగోతి వెంకట సత్యనారాయణ, మన్యాల సోంబాబు, పోతిన శివ, నాగోతి వెంకట్రావు, కానూరు అచ్యుతరావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, నాగోతి వెంకట్రావు, లొడగల అప్పారావు, చెట్టుపల్లి సన్యాసిరావు, నమ్మి రమణ, బోయి శ్రీను ,బోయి రామాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిపాలతో మీ అందం రెట్టింపు

## ఈ నేచురల్ మిల్క్ ఫేస్ ప్యాక్స్ ట్రై చేయండి



పాలు ఆరోగ్యానికి ఎంత మంచిదో మనందరికి తెలుసు.. కానీ పాలతో చర్మ సౌందర్యాన్ని పెంచుకోవచ్చని మీకు తెలుసా?

అవును పాలతో కలిపి ఈ ఫేస్ ప్యాక్‌లు ట్రై చేశారంటే అందం రెట్టింపు అవుతుంది. పాలలోని సహజ గుణాలు ముఖంపై మురికిని, మృతుకణాలను తొలగిస్తుంది. పాలు చర్మాన్ని హైడ్రేట్ చేసి తేమగా ఉండేలా చేస్తుంది. పాలలో అనేక రకాల విటమిన్లు, పోషకాలు, లాక్టిక్ యాసిడ్ వంటి గుణాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి చర్మాన్నిపునరుజ్జీవింప చేస్తాయి. మీరు పాటించే స్కిన్ కేర్ రొటీన్‌లో పాలను కూడా ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. పచ్చి పాలను ముఖానికి వాడినట్లైతే చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా పచ్చిపాలతో ఈ పదార్థాలను కలిపి ఫేస్ ప్యాక్ ట్రై చేశారంటే మీ చర్మం మిల మిల మెరిసిపోవడం ఖాయం.

### పచ్చి పాలు, బాదం పప్పు ఫేస్ ప్యాక్

ముందుగా బాదం పప్పును రాత్రంతా నానబెట్టండి. ఆ తర్వాత పచ్చి పాలలో బాదం పప్పులు వేసి మెత్తగా పేస్ట్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు అప్లై చేయండి. 10 నిమిషాల తర్వాత ముఖాన్ని సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ముఖం కాంతివంతంగా మారుతుంది. ఇలా చేయడం వల్ల ముఖంపై మచ్చలు, మొటమలు తగ్గిపోతాయి. చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడతాయి.

### పచ్చి పాలు, తేనె ఫేస్ ప్యాక్

పచ్చి పాలల్లో తేనె కలిపి ముఖానికి అప్లై చేయండి. 10-15 నిమిషాల తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా ప్రతిరోజు చేస్తే చర్మం బిగుతుగా మారుతుంది. మృతుకణాలు తొలగిపోతాయి. ముఖంపై మచ్చలు, ముడతలు తగ్గిపోయి కాంతివంతంగా మెరుస్తుంది.



### పచ్చిపాలు, పసుపు ఫేస్ ప్యాక్

పచ్చి పాలల్లో చిటెకెడు పసుపు వేసి ముఖానికి అప్లై చేయండి. 5-10 నిమిషాల తర్వాత సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే మీ ముఖం కాంతివంతంగా మెరుస్తుంది. పసుపులో ఉండే యాంటీ బయాటిక్స్ చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

### పాలు, అవకాడో ఫేస్ ప్యాక్

మూడు టేబుల్ స్పూన్ పాలల్లో అవకాడో గుజ్జును కలిపి మెత్తగా పేస్ట్ చేయాలి. ఆ మిశ్రమాన్నిముఖానికి, మెడకు అప్లై చేయాలి. అరగంట తర్వాత సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

### పాలు, బొప్పాయి ఫేస్ ప్యాక్

బొప్పాయి గుజ్జులో రెండు టేబుల్ స్పూన్ పాలు, టీ స్పూన్ తేనె కలిపి రాత్రి పడుకునే ముందు ముఖానికి అప్లై చేయండి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా మెరుస్తుంది.



## పచ్చి కొబ్బరిని వాడితే.. బ్యూటీ పార్లర్‌కు వెళ్లాల్సిన అవసరమే ఉండదు

కొబ్బరితో ఎన్నో రకాల రుచికరమైన వంటలను తయారుచేసుకోవచ్చు. ఎక్కువగా ఇది దక్షిణ భారతదేశంలో వాడుతుంటారు. ప్రతీ వంటకాల్లోను కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. అందువల్ల అక్కడ ప్రతీ ఒక్కరు అందంగాను, యవ్వనంగాను కనిపిస్తుంటారు. అయితే కొబ్బరిని సాధారణంగా అయితే కొబ్బరి చట్నీ, సాంబార్, కొబ్బరి అన్నం, కొబ్బరి స్వీట్ వంటి రకరకాల పదార్థాలను తయారుచేసుకుని ఆస్వాదిస్తుంటారు అని మాత్రమే తెలుసు. అంతేకాదు కొబ్బరిని పొడిగా చేసుకుని ప్రతీ వంటల్లోను ఉపయోగిస్తే ఎంతో రుచికరమైన ఆహారాన్ని తినవచ్చు.

అయితే పచ్చి కొబ్బరితో ఆరోగ్యానికి పుష్కలమైన ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యంతో పాటు చర్మ సౌందర్యాన్ని కూడా కాపాడుకోవచ్చని కూడా అంటున్నారు. కొబ్బరిలో ఫైబర్, విటమిన్ సి, ఈ, బి, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, మినరల్స్ వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మాత్రమే కాదు చర్మ సౌందర్యాన్ని కూడా రక్షిస్తాయి.

పచ్చి కొబ్బరి జీవక్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను కూడా దూరం చేస్తుంది. కొబ్బరిలో ఉండే విటమిన్లు, మినరల్స్ జుట్టును ఆరోగ్యంగా ఉంచడంతో పాటు చర్మాన్ని కూడా యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. ముఖ్యంగా వయసు మీద పడుతున్న వారికి ఇది ఓ అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది. చర్మంపై ముడతలు, మచ్చలు వంటి వాటిని తొలగించేందుకు తోడ్పడుతుంది.

కొబ్బరిలో పుష్కలమైన విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు వంటి ఉండడం వల్ల ఇవి బరువును తగ్గించుకోవడానికి కూడా సహాయడపతాయి. అందువల్ల తరచూ కొబ్బరిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆకలిని తగ్గించి బరువు నియంత్రిస్తుంది. అధిక కేలరీలు తీసుకోవడం వంటి వాటిని కూడా నిరోధిస్తుంది.

కొబ్బరి కేవలం చర్మ సౌందర్యానికి మాత్రమే కాకుండా అనారోగ్య సమస్యలకు కూడా ఎంతగానో సహాయపడుతుంది. అందులో ముఖ్యంగా ప్రస్తుతం ఎదుర్కుంటున్న గుండె సమస్యలకు అద్భుతంగా పనిచేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. మంచి కొలస్ట్రాల్ పెంచి, చెడు కొలస్ట్రాల్ ను తగ్గిస్తుంది. పచ్చి కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉండడం వల్ల రోగనిరోధక వ్యవస్థలను బలపరుస్తుంది. అంతేకాదు ఇందులో ఉండే కాల్షియం, పొటాషియం ఎముకలను బలోపేతం చేసేందుకు సహాయపడతాయి.

# నేటితో వాల్తేరుకు వీడ్కోలు!

### - 120 ఏళ్ల ప్రస్థానానికి చరిత్రలో చోటు
### - బ్రిటీష్ కాలం నుంచీ వాల్తేరు ప్రత్యేక స్థానం
### - డాక్టర్ పెదిరెడ్ల రాజశేఖర్

**విశాఖపట్నం, మే 30, జయ జయహే :**

తూర్పు కోస్తా రైల్వేలోని వాల్తేర్ డివిజన్ 120 ఏళ్ల ప్రస్థానం ఆదివారంతో ముగిసిపోతున్నందుకు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నామని సౌత్ కోస్ట్ రైల్వే జోనల్ ఓబీసీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పెదిరెడ్ల రాజశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భవిష్యత్తు కాలమానములో వాల్తేరు పేరు చిరస్థాయిగా మిగిలిపోతుందో లేక చెరిగిపోతుందో తెలీని బాధలో రైల్వే వర్గాలున్నాయన్నారు. వాల్తేర్ డివిజన్ బ్రిటిష్ కాలము నుండి అనేక ఆటుపోటులను ఎదుర్కొంటూ దేశంలోనే అత్యధిక ఆదాయం ఆర్జించడంలో మొదటి స్థానంలో ఉండేదని వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రాంతం ఇదివరలో బెంగాల్‌లో సౌత్ ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోను , తరువాత ఒడిశా రాష్ట్ర అధీనంలో ఉన్నటువంటి ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లో ఉంటూ 40 ఏళ్ల పోరాటం తర్వాత ఉత్తరాంధ్ర కలల సాధన ఇప్పుడు అబివృద్ధి దిశగా అడుగులు వేస్తు వాల్తేర్ డివిజన్ రూపాంతరము చెంది విశాఖపట్నం డివిజన్ గా పేరు మార్చుకుని జోనల్ హెడ్ క్వార్టర్ గా వృద్ధి చెంది సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌గా ఆవిర్భవించిందన్నారు.



సౌత్ కోస్ట్ రైల్వే జోన్ 4 దశాబ్దాల పోరాటాల ఫలితంగా సోమవారం నుంచీ జోనల్, డివిజన్‌ల అధికారికంగా కార్యకలాపాలు నిర్వహించుటకు రైల్వే సర్వసన్నద్ధమవుతున్నందుకు రైల్వే ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. ఈ గెజెట్ లో సౌత్ రైల్వే జోనల్ విస్తీర్ణం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్ లో ఉన్నటువంటి 4 విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు పక్కాగా తేలడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సామరస్యంగా కార్యకలాపాలు సాగుతాయన్న విశ్వాసం కార్మికుల్లో ఉందన్నారు. ఉత్తరాంధ్ర వాసులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలి అంటే ఇదే ప్రాంతంలో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డును, రైల్వే లోకల్ రిక్రూట్మెంట్ సెల్ ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, అలాగే శిక్షణ పరమైన విషయాలకై అనేక రైల్వే జోన్లపై ఆధారపడి ఇక్కడ పనిచేస్తున్న




సిబ్బంది ఇతర జోన్ లకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా అన్ని రకాలైన నైపుణ్య శిక్షణ వ్యవస్థలను విశాఖపట్నం సౌత్ కోస్ట్ జోన్‌లోనే ఏర్పాటు చేయాలని కోరారు. విశాఖలో రైల్వేకి కావాల్సినంత విలువైన విస్తీర్ణం అందుబాటులో ఉన్నందున జోన్‌లో ఈ ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటుకు ఎంతో ఉపయోగకరంగాను, సిబ్బంది నైపుణ్యతకు మరింత దోహదపడుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని రైల్వే మంత్రి దృష్టి సారించాలని కోరారు. ఈ పోరాటాలలో ఇప్పటివరకు మాతోపాటు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

For a pure tomorrow.. జయహో

# అప్పుల ఊబిలో అన్నదాత

## కౌలు రైతు కన్నీటి గాథకు తెరపడేదెన్నడు?

**"రైతే రాజు" అని చెప్పుకునే దేశంలో నేడు రైతు జీవితం అత్యంత దయనీయ స్థితికి చేరుకుంది. ముఖ్యంగా సొంత భూమి లేకుండా ఇతరుల పొలాలను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలు రైతుల పరిస్థితి మరింత విషాదకరంగా మారింది. దేశానికి అన్నం పెడుతున్న ఈ వర్గం రైతులు అప్పులు, నష్టాలు, అవమానాలు, ఆత్మహత్యల మధ్య జీవనం సాగిస్తున్నారు. ఇటీవల తెలంగాణలోని వనపర్తి జిల్లాలో జరిగిన కౌలు రైతు కుటుంబ సామూహిక ఆత్మహత్య దేశవ్యాప్తంగా కలకలం రేపింది. అయితే అది ఒక్క కుటుంబం విషాదం మాత్రమే కాదు... దేశ వ్యవసాయ రంగంలో పెరుగుతున్న సంక్షోభానికి ప్రతీక.**



### వ్యవసాయాన్ని భుజాన మోస్తున్న కౌలు రైతులు

భారతదేశంలో సాగవుతున్న భూమిలో గణనీయమైన భాగం కౌలు రైతుల చేతుల్లోనే ఉంది. వ్యవసాయ నిపుణుల అంచనాల ప్రకారం దేశవ్యాప్తంగా 30 నుంచి 40 శాతం సాగు భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ శాతం 45 దాటింది.

గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు పెరగడం, యువత వ్యవసాయానికి దూరమవడం, ఉద్యోగాల కోసం ఇతర రంగాల వైపు మొగ్గుచూపడం వల్ల భూమి యజమానులు పొలాలను కౌలుకు ఇస్తున్నారు. భూమి యజమాని పేరు పట్టాదారు పుస్తకంలో ఉంటుంది. కానీ విత్తనం వేయడం నుంచి కోత వరకు చెమటోడ్చేది కౌలు రైతే. పంట పండకపోతే నష్టపోయేది కూడా అతడే. అయినప్పటికీ ప్రభుత్వ రికార్డుల్లో అతనికి రైతుగా గుర్తింపు ఉండదు.

### పెరుగుతున్న సాగు ఖర్చులు

ఒకప్పుడు వ్యవసాయం తక్కువ పెట్టుబడితో సాగేది. కానీ నేడు వ్యవసాయం భారీ మూలధనం అవసరమైన రంగంగా మారిపోయింది.

విత్తనాల ధరలు గత ఐదేళ్లలో 50 శాతం వరకు పెరిగాయి. ఎరువులు, పురుగుమందుల ధరలు 60 శాతం వరకు పెరిగాయి. డీజిల్ ధరల పెరుగుదలతో యంత్రాల అద్దెలు కూడా గణనీయంగా పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కొరత కారణంగా రోజుకూలీ రూ.500 నుంచి రూ.800 వరకు చేరింది.

ప్రస్తుతం ఒక ఎకరం వరి సాగుకు సుమారు రూ.30,000 నుంచి రూ.40,000 వరకు ఖర్చవుతోంది. పత్తి సాగుకు రూ.45,000 నుంచి రూ.65,000 వరకు, మిర్చి వంటి వాణిజ్య పంటలకు మరియు ఉద్యాన పంటలకు లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి అవసరమవుతోంది. దీనికి అదనంగా ఎకరాకు రూ.20,000 నుంచి రూ.60,000 వరకు కౌలు చెల్లించాల్సి వస్తోంది.

ఇంత పెట్టుబడి పెట్టిన రైతుకు పంట విఫలమైతే తిరిగి నిలబడే అవకాశం లేకుండా పోతోంది.

### ప్రకృతి వైపరీత్యాల పంజా

వాతావరణ మార్పులు వ్యవసాయాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఒకప్పుడు కాలానికి తగ్గట్టు కురిసే వర్షాలు ఇప్పుడు అసమయానికి కురుస్తున్నాయి. కొన్నిచోట్ల వరదలు, మరికొన్ని ప్రాంతాల్లో కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

అకాల వర్షాలు, వడగళ్ల వానలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, కొత్త రకాల తెగుళ్లు రైతులకు పెద్ద సవాలుగా మారాయి. ఎంతో కష్టపడి పండించిన పంట ఒక్క రాత్రిలోనే నేలమట్టమవుతున్న ఘటనలు తరచూ కనిపిస్తున్నాయి.

పంట నష్టపోతే భూమి యజమానికి పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. కానీ కౌలు రైతు మాత్రం అప్పుల పాలై కుటుంబంతో సహా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతోంది.

### మార్కెట్‌లో గిట్టుబాటు ధరల సంక్షోభం

వ్యవసాయంలో మరో ప్రధాన సమస్య ధరల అస్థిరత. రైతు ఎక్కువగా పండిస్తే ధరలు పడిపోతాయి. తక్కువగా పండిస్తే దిగుబడి ఉండదు. ఉత్పత్తి వ్యయం పెరిగినా మార్కెట్ ధరలు మాత్రం రైతుకు అనుకూలంగా ఉండవు. మధ్యవర్తులు, నిల్వ సౌకర్యాల కొరత, మార్కెట్ అసమతుల్యత రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తున్నాయి.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా ఉత్పత్తి వ్యయం - సీ2 -పై 50 శాతం లాభం కలిపి మద్దతు ధరలు ఇవ్వాలన్న డిమాండ్ ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదు.

### బ్యాంకు రుణాలకు దూరం

కౌలు రైతుల దుస్థితికి ప్రధాన కారణాల్లో ఒకటి సంస్థాగత రుణాల కొరత. భూమి యాజమాన్య పత్రాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడుతున్నాయి. కిసాన్ క్రెడిట్ కార్డులు, పంట రుణాలు, ఇతర సబ్సిడీ పథకాలు చాలా వరకు భూ యజమానులకే పరిమితమవుతున్నాయి.

దీంతో కౌలు రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. నెలకు 2 నుంచి 5 శాతం వరకు వడ్డీ చెల్లిస్తూ అప్పులు తీసుకుంటున్నారు. ఒక సీజన్ నష్టపోతే అప్పు రెండింతలు అవుతోంది. మరో సీజన్ నష్టపోతే ఆ కుటుంబం పూర్తిగా కుప్పకూలుతోంది.

### ఆత్మహత్యల వెనుక దాగి ఉన్న కన్నీటి కథలు

జాతీయ నేర గణాంకాల బ్యూరో - ఎన్‌సీఆర్‌బీ నివేదికల ప్రకారం ప్రతి సంవత్సరం దేశంలో 10 వేల నుంచి 12 వేల వరకు రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

ఇవి కేవలం సంఖ్యలు కావు. ప్రతి సంఖ్య వెనుక ఒక కుటుంబం విషాదం ఉంది. తండ్రిని కోల్పోయిన పిల్లలు ఉన్నారు. భర్తను కోల్పోయిన భార్య ఉంది. తల్లిదండ్రులను కోల్పోయిన కుటుంబం ఉంది.

అప్పులు తీర్చలేక, వడ్డీ వ్యాపారుల వేధింపులు భరించలేక, పంటలు చేతికిరాక, సమాజంలో అవమానాలు ఎదుర్కోలేక అనేక మంది రైతులు చివరకు ఆత్మహత్యలను ఆశ్రయిస్తున్నారు.

వనపర్తి ఘటన దేశాన్ని కదిలించింది. కానీ ఇటువంటి ఘటనలు దేశంలోని అనేక గ్రామాల్లో మౌనంగా జరుగుతూనే ఉన్నాయి.

### ప్రభుత్వాలు చేయాల్సిందేమిటి?

కౌలు రైతుల సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాదు, శాశ్వత చర్యలు అవసరం.

కౌలు రైతులకు చట్టబద్ధ గుర్తింపు: ప్రతి కౌలు రైతుకు అధికారిక గుర్తింపు పత్రం జారీ చేయాలి.

పంట రుణాల అందుబాటు: సీసీఆర్‌సీ లేదా సాగుదారు ధృవీకరణ ఆధారంగా బ్యాంకు రుణాలు అందించాలి.

పంట బీమా ప్రయోజనాలు: ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం నేరుగా సాగు చేసిన రైతుకే అందాలి.

గిట్టుబాటు ధరలకు హామీ: స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పూర్తిగా అమలు చేయాలి.

గ్రామీణ మానసిక ఆరోగ్య సేవలు: రైతుల కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు, హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయాలి.

ప్రకృతి వైపరీత్య నిధి: కౌలు రైతుల కోసం ప్రత్యేక అత్యవసర సహాయ నిధిని ఏర్పాటు చేయాలి.

### రైతు బతికితేనే దేశం బతుకుతుంది

వ్యవసాయం కేవలం ఒక వృత్తి కాదు. అది దేశ ఆహార భద్రతకు మూలాధారం. రైతు పొలంలో చెమటోడ్చకపోతే దేశ ప్రజల కంచంలో అన్నం చేరదు.

కాబట్టి కౌలు రైతుల సమస్యలను కేవలం రైతుల సమస్యలుగా చూడరాదు. అవి దేశ భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలు. కౌలు రైతుకు గుర్తింపు, రుణ సౌకర్యం, గిట్టుబాటు ధర, సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వాల అత్యవసర బాధ్యత.


నేడు కౌలు రైతును కాపాడలేకపోతే రేపు వ్యవసాయాన్ని కాపాడలేం. వ్యవసాయం లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ, ఆహార భద్రత రెండూ సంక్షోభంలో పడతాయి.

అన్నం పెట్టే చేతికి భరోసా ఇవ్వడం సమాజం, ప్రభుత్వం రెండింటి బాధ్యత..



**జి. అజయ్ కుమార్**
**వ్యవసాయ నిపుణులు**

---



## నైట్ సఫారీకి వీఎంఆర్‌డీఏ ఏర్పాట్లు

**అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకంగా అభివృద్ధి**

**మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్**

**విశాఖపట్నం, మే 30, జయ జయహే :**

విశాఖపట్నంను అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ అన్నారు. ప్రకృతి రమణీయతకు మారు పేరైన విశాఖలో పర్యాటక ప్రదేశాలైన కైలాసగిరి, జూ పార్క్, కంభాలకొండ తదితర ప్రాంతాలను కలిపి, పర్యాటకంగా పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత వినోదాత్మక ప్రాంతంగా, విశాఖకు వచ్చే సందర్శకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయనున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బెంగుళూరుకి చెందిన ఇంటిగ్రేటెడ్ డిజైన్ సంస్థ ప్రతినిధులతో ఆయన శనివారం సమావేశమయ్యారు. విశాఖలో వైవిధ్యభరితమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయని, వాటిని పరిగణనలోకి తీసుకొని అభివృద్ధి నివేదికను రూపొందించాలని ఆదేశించారు. ప్రధానంగా విశాఖకి దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులను మెప్పించేలా అద్భుతమైన ఆకర్షణలు ఇక్కడ ఏర్పాటుచేసేలా చూడాలని, ముఖ్యముగా కైలాసగిరి, జూ పార్క్, కంభాలకొండ తదితర ప్రాంతాల్లో ఉండే వన్య ప్రాణుల సంరక్షణ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాల్లో ఉండే నైట్ సఫారీ సదుపాయం ఇక్కడ అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇంజినీరింగ్ విభాగ అధికారులతో సమన్వయం చేసుకొని, పూర్తి స్థాయి నివేదికను ఆగస్టు మాసాంతానికి సిద్ధం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సింగపూర్ కు చెందిన మాందాయ్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో ఇంటిగ్రేటెడ్ డిజైన్ సంస్థ ప్రతినిధులు మోహనరావు, రాహుల్ పాల్ తదితరులు తాము సర్వే చేసిన వివరాలు, అభివృద్ధి చేయాల్సిన అంశాలతో కూడిన రిపోర్ట్ ను మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ కి అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ రాంబాబు , ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ శిరీష పాల్గొన్నారు.



## భవిష్యత్తు అంతా సాంకేతిక వస్త్రాలదే

**వ్యవసాయం తర్వాత వస్త్ర పరిశ్రమ ద్వారానే ఉపాధి**

**బ్రాండిక్స్ తరహా పరిశ్రమలు రావాలి**

**కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్**

**అచ్యుతాపురం, మే 30, జయ జయహే**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్త్ర పరిశ్రమ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, బ్రాండిక్స్ తరహాలో మరిన్ని పరిశ్రమలు ఇక్కడికి వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్ర పారిశ్రామిక రంగానికి బలమైన ఊతం లభిస్తుందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. శనివారం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ప్రముఖ అంతర్జాతీయ వస్త్ర తయారీ సంస్థ 'బ్రాండిక్స్' ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థలో జరుగుతున్న వస్త్ర ఉత్పత్తుల తయారీ, అంతర్జాతీయ ఎగుమతులు, దిగుమతుల ప్రక్రియను బ్రాండిక్స్ ఇండియా డైరెక్టర్, భారతీయ భాగస్వామి దొరస్వామి మంత్రికి క్షుణ్ణంగా వివరించారు. ఫ్యాక్టరీ అంతటా పర్యటించి కార్మికుల పనితీరును, వారికి కల్పిస్తున్న వసతులను పరిశీలించిన కేంద్రమంత్రి, యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధను ప్రత్యేకంగా అభినందించారు.

### కోటి పెట్టుబడికి 50 మందికి ఉపాధి...!

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న ఏకైక రంగం టెక్స్‌టైల్స్ (జౌళి) మాత్రమేనని మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. గార్మెంట్ రంగానికి ఉన్న ఉపాధి సామర్థ్యంపై కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్స్‌టైల్ రంగంలో పెట్టే ప్రతి రూ. 1 కోటి పెట్టుబడికి సుమారు 50 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన వెల్లడించారు. బ్రాండిక్స్ వంటి భారీ పరిశ్రమల ఏర్పాటు వల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు, యువతులు వేల సంఖ్యలో ఉద్యోగాలు సాధిస్తూ ఆర్థికంగా స్థిరపడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. బ్రాండిక్స్ రాకతో ఈ ప్రాంతంలో మహిళా సాధికారత గణనీయంగా పెరిగిందని స్థానికులు తనకు స్వయంగా తెలిపారన్నారు. ఇంట్లో ఒక మహిళ ఆర్థికంగా బలోపేతమైతే ఆ కుటుంబమంతా వృద్ధి చెందుతుందన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తు అంతా సాంకేతిక వస్త్రాల దేనని కేంద్ర మంత్రి చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరిగిన సమావేశంలో ఈ రంగం అభివృద్ధిపై తాము సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుతం సాధారణ దుస్తులతో పాటు ఏరోస్పేస్, డ్రోన్లు, రక్షణ, వైద్య, వ్యవసాయ రంగాలలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ వినియోగం విపరీతంగా పెరుగుతోందని వివరించారు. ఈ సరికొత్త విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, బ్రాండిక్స్ తరహాలో మరిన్ని పరిశ్రమలు ఇక్కడికి వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్ర పారిశ్రామిక రంగానికి బలమైన ఊతం లభిస్తుందని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జౌళిశాఖ ఉన్నతాధికారులు, బ్రాండిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

---

# పర్యావరణ హితంగా జీవించుదాం





**విత్తన బంతులతో శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలి**

**డ్రోన్ లతో చల్లేందుకు విత్తనాల గోళీలు తయారు చేయాలి: జెవి రత్నం**

**విశాఖపట్నం (జయ జయహే)**

పర్యావరణ హితంగా జీవించుదాం అని ఎస్ ఒ ఎస్ విద్యార్థులకు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు . శనివారం ఉదయం పెందుర్తి మండలం పెద్ద గాడి దగ్గర ఉన్న సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు నేతృత్వంలో భీమిలి ఎస్ ఒ ఎస్ విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ముందుగా డ్రోన్ లతో విత్తనాల గోళీలు జల్లించేందుకు విద్యార్థులు తో ఆరు మిల్లీ మీటర్ల సైజ్ లో విత్తనాల గోళీలు, బంతులు తయారు చేయించారు. అనంతరం రత్నం మాట్లాడుతూ విత్తన గోళీలు, బంతులు తయారు చేసి, కొండల మీద, తీరంలో చల్లాలని, తద్వారా శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలని కోరారు. డ్రోన్ లతో చల్లెర్ఘుదుకు ఆరు మిల్లీ మీటర్ల పరిమాణం లో విత్తనాల గోళీలు తయారు చేయడం ఆనందంగా ఉంది అని పేర్కొన్నారు. సంకల్ప కళా గ్రామం ఒక పర్యాటక ప్రదేశం అని వివరించారు. ఈ గ్రామం మరింత విస్తృతంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల చలపతిరావు మాట్లాడుతూ ఎద్దు గానుగ తో తయారు చేసిన నూనెలు ఆరోగ్యకరమైనవనిగా వివరించారు. అంతే కాకుండా తమ వద్ద కొయ్య బొమ్మలు, ప్రకృతి ఆధారంగా వేసిన రంగులతో నేసిన బట్టలు తయారు అవుతాయి అని వివరించారు. అలాగే ప్రకృతి ఆధారంగా పండించిన పంటలు లభ్యమవుతాయి అని అన్నారు. సంస్థ ప్రతినిధి జమీలియా మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ప్రకృతి తో మమేకమై జీవించాలని కోరారు. మనం ఆరగించిన పండ్ల విత్తనాలు దాచి విత్తనాల బంతులు, గోళీలు తయారు చేయడం అవసరం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, ఎస్ చెస్ భీమిలి ప్రతినిధులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com